# ప్రజాజ్యోతి

అదిలాబాద్ | మంచిర్యాల | కొమురంభీం ఆసిఫాబాద్ | నిర్మల్

శనివారం 28-3-2026 పేజీలు : 13





## నిర్మల్ పట్టణంలోని శ్యాంగడ్ హత్య కేసును చేదించిన పోలీసులు

-ఇద్దరు నిందితులు అరెస్ట్ - నేరం చేసిన వాళ్ళు శిక్ష నుంచి తప్పించుకోలేరు ని నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,వెల్లడి

ఖానాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి ):

జిల్లా కేంద్ర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసును నిర్మల్ పట్టణ పోలీసులు 48 గంటల్లోనే చేదించారు.24న నిర్మల్ పట్టణంలోని శ్యామ్ గడ్ సమీపంలో కోట వెనుక భాగంలో జరిగిన హత్య కేసును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, పర్యవేక్షణలో నిర్మల్ టౌన్ పోలీసులు చాక చక్యంగా సి.సి ఫుటేజీ ఆధారంగా ఛేదించారు. కెమెరాకు శుక్రవారం వివరాలను ఎ ఎస్పీ సాయికిరణ్ తెలియజేశారు పట్టణానికి చెందిన తిరుమల అనే మహిళను ఒకరికి తెలియకుండా ఒకరు అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఇందులో గుప్పలపాడు శ్రీనివాస్ వెంకటేష్ రాజు తో పాటు హత్యకు గురైన మృతులు గజానందు సైతం కొద్దిరోజులుగా వ్యవహారం నడుపుకుంటున్నారు ..

మిగతా 10లో...

## కమనీయం రాములోరి కల్యాణం





- జై శ్రీరామ్ నామస్మరణతో మారు మ్రోగిన రామాలయాలు
- ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఘనంగా శ్రీ రాములోరి కళ్యా ణ మహోత్సవం
- భక్తులతో కిట కిట లాడినరా మాలయాలు
- అదిలాబాదులో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- ప్రత్యేక అన్నదాన ప్రసాద కా ర్యక్రమాలు





ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27, (ప్రజా జ్యోతి):

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం శ్రీ రాములోరి కళ్యా ణ మహోత్సవం ఘనంగా, వై భవంగా నిర్వహించారు. శ్రీ రామనవమిని పురస్కరించు కొని భక్తులు పెద్ద ఎత్తున రా మాలయాలకు పరుగులు తీ సి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు తీర్చుకున్నారు. మధ్యా హ్నం హిందూ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం శ్రీరామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. వేద పండితు ల మంత్రోచ్చారణలతో శ్రీ సీతా రాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పెద్ద ఎత్తున ప్రజలు, భక్తు లు తరలి వెళ్లారు. ఆలయాల న్నీ భక్తులతో కిట కిటలాడా యి. మండుటెండను సైతం లె క్కచేయకుండా భక్తులు పెద్ద ఎత్తున రామాలయాలకు పరుగులు తీశారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ నిర్వా హకులు భక్తులు ఎలాంటి ఇ బ్బందులు ఎదుర్కోకుండా ప్ర త్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అన్నదాన ప్రసాద కార్యక్రమాలు కూడా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ మహో త్సవాన్ని నిర్వహించారు.

లోపలి పేజీల్లో...

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న

## మున్సిపల్ కార్పొరేటర్లు



మంచిర్యాల, 27 మార్చి (ప్రజా జ్యోతి):

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీకి చెందిన 5వ డివిజన్ కార్పొరేటర్ తోటపెల్లి రాజేశ్వరి, 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత-రాజేష్ లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై విశ్వాసంతో పలువురు ప్రజాప్రతినిధులు ...

మిగతా 3లో...

# డీసీసీ కార్యాలయంలోముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతిః**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం రైతుల అకౌంట్లలో రైతు భరోసా నిధులను జమ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షురాలు అత్రం సుగుణక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతుల సంక్షేమాన్ని ఆకర్షించే కార్యక్రమంగా ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ మార్కెట్ డైరెక్టర్ మారుతీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ సుజాయిత్ ఖాన్, సిడం తిరుపతి, కోవా ఇందిరా, పెందుర్ సుధాకర్, మారుతి పటేల్, జక్కన్న, ఇమ్రాన్, కట్కర్ భీమ్రావు, మానే సంతోష్, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.రైతుల సంక్షేమాన్ని



ముందుకొచ్చే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో సానుకూల స్పందన పొందింది.

# జన్నారం నియోజకవర్గ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




**జన్నారం,మార్చ్27 27(ప్రజాజ్యోతి)ః**
జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ కోరారు.మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో వివిధ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... జన్నారంను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు వ్యాపారస్తులకు, విద్యార్తులకు,యువకులకు, అబివృద్ధి ఏ విధంగా చెందుతుంది అనేక అంశాలపై చర్చించారు.అలాగేరిటైడ్ ఉద్యోగులు,జన్నారం మండలం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీరాముల కొండయ్య మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడక ముందు, తరువాత జన్నారం మండల ప్రజల పరిస్థితులు ఏ విధంగా ఉందో పూర్తిగా వివరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ అసెంబ్లీ నియోజకవర్గం కావాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు.లేకుంటే భవిష్యత్ లో జన్నారమే కనుమరుగయే పరిస్తితి ఉందన్నారు.అదేవిధంగా సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం ఉద్యమాలలో పాల్గొంటామని గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేస్తామని ప్రత్యక్షంగా ఉద్యమాలలో పాల్గొంటామని తెలిపారు. వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ మాట్లాడుతు టైగర్ జోన్ ఏర్పడి మా వృత్తినే దెబ్బ తీసిందని పనులు లేక పస్తులు ఉండే పరిస్తితి వచ్చిందని అన్నారు.మహేంద్ర సంఘం మండల కార్యదర్శి కోడిజుట్టు రాజన్న మాట్లాడుతు మా కులం వెదురు బొంగు పై అడవి ఉత్పతులపై ఆధారపడి జీవిస్తే అసలు వృత్తే కనుమరుగయ్యే పరిస్తితి ఉందన్నారు.సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతు ఏది ఏమైన ఉద్యమాల ద్వారానే అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతు టైగర్ జోన్ పేరుతో అడవిని నమ్ముకొని ఉన్న ఆదివాసులదర్ని అడవి నుండి తరుముతున్నారని కనీసం వారికి జీవనోపాధి లేకుండ పోయిందని అన్నారు. మహిళా సంఘం నాయకురాలు జయ మాట్లాడుతూ పోరాటంలో మహిళలందరు పాల్గొంటారని చెప్పారు.సామాజిక కార్యకర్తలు కొండపల్లి మహేష్ మామిడి విజయ్ రిటైడ్ ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షులు కూకటికారి బుచ్చన్న మాట్లాడుతు రిటైడ్ ఉద్యోగులందరు ఈ పోరాటంలో పాల్గొంటామని అన్నారు సీఐటీయూ నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ లు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో ముందు ఉంటామని అన్నారు.ఏప్రిల్ 6న పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు.జన్నారం మండల ప్రజలు ప్రతి ఒక్కరు స్మార్ట్ పోన్ లలో పేస్ బుక్ ట్విట్టర్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ స్టేటస్ లో జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అందరు పెట్టుకోవాలని గవ్వల శ్రీకాంత్ కోరారు.

# స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు 30న -- అర్హులైన విద్యార్థులు హాజరు కావాలి

**- మంచిర్యాల జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి గుర్రాల హనుమంత రెడ్డి**



**మంచిర్యాల, 27 మార్చి (ప్రజా జ్యోతి):**
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 30 న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి గుర్రాల హనుమంత రెడ్డి తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల ఆదేశాల మేరకు ఈ ఎంపికలు జరుగనున్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం (జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల వెనుక, బస్టాండ్ సమీపంలో)లో ఈ ఎంపికలు నిర్వహించ బడతాయని తెలిపారు.ఇప్పటికే అధికారిక వెబ్సైట్లో నమోదు చేసుకున్న విద్యార్థులు మాత్రమే ఎంపికలకు అర్హులని స్పష్టం చేశారు. నాలుగో తరగతి ప్రవేశం కోసం 8 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. అనగా 01 సెప్టెంబర్ 2017 నుంచి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని వివరించారు. మూడో తరగతి పూర్తి చేసి నాలుగో తరగతికి ప్రవేశించనున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనవచ్చాన్నా రు.ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫారం, ప్రస్తుత పాఠశాల నుండి వయస్సు మరియు స్టడీ సర్టిఫికేట్, జనన నమోదు ధృవీకరణ పత్రం, మూడో తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఐదు పాస్పోర్ట్ సైజు ఫోటోలు ఒరిజినల్తో పాటు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు.ఎంపిక ల సందర్భంగా ఎత్తు, బరువు వంటి శారీరక ప్రమాణాల పరిశీలనతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కేజీ మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగులు వంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అదనంగా మెడికల్ టెస్ట్ ద్వారా వయస్సు నిర్ధారణ కూడా చేస్తారని చెప్పారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తప్పనిసరిగా ఎంపికలకు హాజరుకావాలని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి గుర్రాల హనుమంత రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు లేకుండా ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్యాయం

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 27, మార్చి (ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన ఎన్నికల అనంతరం గెలిచిన ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించకుండా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ను అన్యాయంగా ప్రవేశపెట్టారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ విమర్శించారు. మంచిర్యాల బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలో ఇటీవల విలీనం చేసిన గ్రామాలు, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక లేకుండానే బడ్జెట్ రూపొందించారని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే స్వలాభాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఖండించారు.
మంచిర్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అభివృద్ధి అంశాలను ప్రస్తావించడంలో విఫలమయ్యారని, ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభివృద్ధి పేరుతో సరైన వర్క్ ఆర్డర్లు, అంచనాలు లేకుండా రహదారి పక్కన ఉన్న వ్యాపారుల స్థలాలను కూల్చివేయడం హీన చర్యగా అభివర్ణించారు.ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇటీవల గెలిచిన బీజేపీ ప్రజా ప్రతినిధులను బెదిరించి పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. బీజేపీ గెలిచిన ప్రాంతాల్లో అభివృద్ధిపై ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఇలాంటి చర్యలు వెంటనే నిలిపివేయకపోతే మంచిర్యాల జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, దుర్గం అశోక్, వెంకటేశ్వరరావు, శ్రీదేవి, కమలాకర్ రావు, పొన్నవేణి సదానందం, నాంపల్లి శ్రీనివాస్, తుమ్మేటి సరిత, గుర్రాల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం

**- కమిషనర్ జి అన్వేష్**

**మంచిర్యాల, 27,మార్చి (ప్రజా జ్యోతి):**
మంచిర్యాల నగర పాలక సంస్థలో ప్రత్యేక బడ్జెట్ సమావేశం నేడు (శనివారం) నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్ తెలిపారు.నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 11:00 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. బడ్జెట్కు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు నిర్వహించే ఈ ముఖ్య సమావేశానికి కార్పొరేటర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, వ్యయాలు, ప్రాధాన్యతా అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



## తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

**– నంబర్ ప్లేట్లు, సరైన వాన పత్రాలు లేని వాహనాలు రోడ్డుపై నడిపిస్తే సీజ్ చేస్తాం**

**- వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ అనిల్ కుమార్**

**మార్చి27,,సిర్పూర్(టి)నియో జకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి:–** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్ పేట్ మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం ఎస్సై అనిల్ కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు సరైనధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని,మైనర్లకు తల్లిదండ్రు లు మైనర్లకు ఇవ్వవద్దని, అన్నారు సరైన ధ్రువ పత్రాలు , నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమేల లో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి మండలం, సామెల గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సామెల గ్రామపంచాయతీ సర్పంచ్ వాడ్గురే సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తులు ఆధ్యాత్మిక భక్తితో ఈ వేడుకలో పాల్గొని ఉత్సాహాన్ని చూపించారు.కార్యక్రమానికి వాడ్గురే నాందేవ్ పటేల్, మాజీ పటేల్ సాకారం, గ్రామ పంతులు మరియు ఇతర పెద్దలు హాజరయ్యారు. గ్రామస్తులు పూజా కార్యక్రమాల్లో కృషి పూర్వకంగా పాల్గొని శ్రీ సీతారాముల ఆశీర్వాదాలను స్వీకరించారు.ముఖ్య అతిథులు ఈ వేడుక గ్రామంలోని సామాజిక ఐక్యతకు మరియు సంప్రదాయాలకు చూపిన గౌరవానికి ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవం ద్వారా గ్రామస్తులలో భక్తి, ఐక్యత మరియు సంప్రదాయాలకు పట్టు బలంగా కనిపించింది.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**పాల్గొన్న ఎమ్మెల్సీ. బేజ్జూర్ మార్చి 27(ప్రజాజ్యోతి):** ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మండలకేంద్రంతో పాటు ఎలుక పెల్లి, కృష్ణా పల్లి పాపన్నపేట, సలుగు పల్లి ,చిన్న సిద్దాపూర్ తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు . మండల కేంద్రంలోని రంగనాయక దేవాలయం, ఎలుకపల్లి బి అభయాంజనేయ ఆలయాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిటల్ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచులు దుర్గం సరోజ తిరుపతి, సెండే. పద్మ, లావణ్య, బెజ్జూరు ఉపసర్పంచ్ రాచకొండ ఆదర్శ్, కాంగ్రెస్ నాయకులు కొంద్ర జగ్గా గౌడ్, సిడం గణపతి, డబ్బుల నానయ్య, డబ్బుల వెంకన్న, కోట్రంగి రామకృష్ణ, ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దు శాంతి భద్రతల పరిరక్షణకు

**- ప్రతి ఒక్కరూ సహకరించాలి లికాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి**

**- సీఐ,ఎస్సై లను ఘనంగా సన్మానించి, సత్కరించిన పెంచికల్పేట్ మండల సర్పంచ్లు**





**మార్చి27,సిర్పూర్(టి)నియో జకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి :–** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు పెంచికల్పేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లోగురువారం సర్పంచులు,ఉప సర్పంచు లకు ఏర్పాటు చేసిన సమావేశం సిర్పూర్ కాగజ్ నగర్ సిఐ కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్సై అనిల్ కుమార్ తో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కుమార స్వామి మాట్లాడుతూ. ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లోజరిగే చిన్నచిన్న వివాదా లను పెద్ద సమస్యలుగా మారక ముందే పరిష్కరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు.అక్రమ మద్యం విక్రయాలు, జూదం, గాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలంలో అనుమతి లేకుండా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి సారించామని, అక్రమ ఇసుక రవాణా జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎవరైనా అనుమానాద స్పద వ్యక్తులు లేదా సంఘటన లు గమనించిన వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు.మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ల ఆధ్వర్యం లో సిఐ కుమారస్వామిని, ఎస్సై అనిల్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినంద నలు తెలిపారు.అనంతరం గ్రామ సర్పంచ్ లు మాట్లాడుతూ... మాకు మండలంలోని సమస్యల పై సర్పంచ్లతో కలిసి మండల అభివృద్ధికి కృషి చేస్తు సహాయ సహకారాలు అందించి రక్షణ లేకుండా మాకు రక్షిస్తున్న రక్షక భటులను అభినందిస్తూ సన్మానించడం జరిగిందని సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది, సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఇద్దరు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్లు



**మంచిర్యాల, 27 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీకి చెందిన 5వ డివిజన్ కార్పొరేటర్ తోటపెల్లి రాజేశ్వరి, 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత–రాజేష్ లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై విశ్వాసంతో పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. మంచిర్యాల పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సేవే లక్ష్యంగా పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆహ్వానం పలుకుతుందని అ న్నారు. పార్టీలో చేరిన కార్పొరేటర్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేపడుతున్న అభివృద్ధి పనులు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. తమ డివిజన్లలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. అలాగే మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ తమకు ఎన్నోసార్లు సహకారం అందించారన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం

## -సీతారాముల కళ్యాణం కమనీయం రమణీయం-రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్ మార్చి 27, (ప్రజా జ్యోతి):** శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి జిల్లాలోని క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీ, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంఘాలపై అపవాదులు వేసి మెడికల్ బోర్డు ఆపడం సరికాదు

## -సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)

**మంచిర్యాల, 27 మార్చి (ప్రజా జ్యోతి):** కార్మిక సంఘాలపై అపవాదులు మోపుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిపివేయడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నేతలు తీవ్రంగా విమర్శించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఆర్కే న్యూటెక్ గనిలో శుక్రవారం సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, పిట్ సెక్రటరీ పెరుక సదానందం ఆధ్వర్యంలో ట్రామర్, లైన్‌మెన్, సపోర్ట్ మెన్ కార్మికులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిచిపోవడానికి కార్మిక సంఘాల ఫిర్యాదులే కారణమని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. కార్మిక సంఘాలను బదనాం చేసే విధానాన్ని ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మెడికల్ బోర్డుల ద్వారా అనేక మంది ఇన్వాల్యుడేషన్ పొందినప్పటికీ, సంస్థపై ఆర్థిక భారం పేరుతో ప్రస్తుతం బోర్డును నిలిపివేయడం సమంజసం కాదన్నారు. సంస్థపై ప్రభుత్వం నిజంగా శ్రద్ధ చూపిస్తే, సింగరేణికి రావాల్సిన బకాయిల వసూలుపై దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపల్



ఎన్నికల సమయంలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కార్మిక సంఘాలపై నెపం మోపడం ప్రభుత్వ చిత్తశుద్ధినిప్రశ్నార్థకంగా మారుస్తుందని విమర్శించారు. మెడికల్ బోర్డుల్లో జరిగిన అవినీతి వ్యవహారాలపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, లేబర్ కోడ్‌ల విషయంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంఘాలు ఎప్పుడూ అవినీతిపై ముందుగానే హెచ్చరికలు చేస్తాయని, వాటిని పట్టించుకోకుండా తరువాత రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం తగదన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలను తప్పుబట్టే విధానాన్ని మార్చి, సింగరేణి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, గత పది నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, అల్వాల అభిలాష్, లింగమూర్తి, పోలు సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఓఎస్/ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షలు 29న

## -జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఏ. పురుషోత్తం

**మంచిర్యాల, 27,మార్చి (ప్రజా జ్యోతి):** నిలవ్-ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులకు ఈ నెల 29వ తేదీన ఎన్ఐఓఎస్/ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షలను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఏ. పురుషోత్తం తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా విద్యాభ్యాసం కొనసాగిస్తున్న అభ్యాసకులు ఈ పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ పరీక్ష ద్వారా అభ్యాసకుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం నైపుణ్యాలను అంచనా వేయనున్నట్లు వివరించారు. పరీక్షకు హాజరు కాబోయే అభ్యాసకులు తమ గ్రామాలలోని సర్వ్ సిబ్బందిని సంప్రదించి ముందస్తుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ప్రతి అభ్యాసకుడు పరీక్షకు హాజరు అయ్యేలా సర్వ్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్ఐఓఎస్/ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఏ. పురుషోత్తం ఆకాంక్షించారు.

# సుగుణక్క నేతృత్వంలో రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. శుక్రవారం డీసీసీ కార్యాలయం ఆవరణలో, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్, మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చిత్రాలతో ఉన్న ఫ్లెక్సీకి సుగుణక్క పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, రైతు భరోసా నిధుల విడుదలతో రాష్ట్రంలోని రైతుల్లో ఆనంద వాతావరణం నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతు భరోసా పథకం ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లో నిధులు జమ కావడం ప్రభుత్వ రైతు అనుకూల విధానాలకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు తారిఖ్, భీమ్ రావ్, కౌన్సిలర్ వినోద్, పిజీఆర్పిఆర్ఎస్ ఇంచార్జి కోవా ఇందిరా, సిడాం తిరుపతి మాజీ ఎంపీటీసీ, నాయకులు పెందోర్ సుధాకర్, ఇమ్రాన్, నిజం, ఆత్రం భీం రావ్, హరీష్, రాము, ఏఎంసి డైరెక్టర్ జకన్నా, మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటును ఈ కార్యక్రమం మళ్లీ ప్రతిపాదించిందని స్థానికులు పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలపై ఘాటైన ప్రశ్నలు లేవనెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

## - ఇంధన ధరలు, కేంద్ర ఆర్థిక విధానాలపై ఆందోళన వ్యక్తం

**మంచిర్యాల,26, మార్చి (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు,



ఇంధన ధరల పెరుగుదలపై శుక్రవారం ఘాటుగా స్పందించారు. గత పదేళ్లుగా అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండటం సాధారణ ప్రజలపై భారంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 50--60 డాలర్ల మధ్య ఉన్న సమయంలో కూడా దేశంలో పెట్రోల్ ధర లీటర్‌కు 100 వరకు పెరగడం అన్యాయం అని విమర్శించారు. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.25 నుండి 30 లక్షల కోట్ల వరకు పన్నుల రూపంలో వసూలు చేసిందని, ఆ నిధులు ఎక్కడ వినియోగించబడినాయో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎల్పీజీ గ్యాస్ కొరతపై వస్తున్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. దేశంలో కేవలం ఒక నెలకు సరిపడే గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయనే వార్తలు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడుతున్న దృశ్యాలు, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని వంశీకృష్ణ అన్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను పానిక్ మోడ్‌లోకి నెట్టే పరిస్థితులు తలెత్తకుండా సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, ఇంధన ధరలను తగ్గించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :**
ఆసిఫాబాద్ పట్టణం జన్కాపూర్‌లోని శ్రీ కోదండ రామాలయం లో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సుగుణక్క మాట్లాడుతూ, "శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంచుతాయి. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయం. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలి" అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, కౌన్సిలర్ కార్తీక్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, చిన్న మలేష్, భీమ్ రావ్, రాము, హరీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో యువకుడు గొంతు కోసుకున్న యువకుడు


### ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వాంకిడి మండలం ఇందాని గ్రామానికి చెందిన దుర్గం వెంకటేష్ అనే యువకుడు మద్యం మత్తులో తన గొంతు కోసుకున్నాడు. స్థానికులు గమనించి వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇంటి వద్ద జరిగిన గొడవ కారణంగా, మద్యం మత్తులో వెంకటేష్ ఈ చర్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ద



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సాగరన్న

### -ఆరోగ్య ఖర్చుల కోసం 2.50 లక్షల ఎల్ఓసీ అందజేత



**మంచిర్యాల, 27, మార్చి ( ప్రజా జ్యోతి):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌కు చెందిన పవర్ లక్ష్మీ అనే నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందింది. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెకు చికిత్స ఖర్చుల నిమిత్తం .2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రజలకు సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో 31వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ప్రమాద బీమాపై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలి

### -శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ -ప్రయోజనాలు పొందేలా ఏర్పాట్లు చేసుకోవాలి




**మంచిర్యాల, 27,మార్చి (ప్రజా జ్యోతి):**
సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి యాజమాన్యం కల్పిస్తున్న ఉచిత ప్రమాద బీమా పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని, దాని ద్వారా లభించే ప్రయోజనాలు పొందేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. సింగరేణి ప్రమాద బీమా పథకం కేవలం ప్రమాదాల్లో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకే కాకుండా ప్రమాదవశాత్తు శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి కూడా ఆర్థికంగా భరోసా కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ-1 గనిలో 2024 మార్చిలో జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన ఉద్యోగి సాదం సత్యనారాయణ కు కోటి రూపాయల బీమా చెక్కును యూనియన్ బ్యాంక్ ప్రతినిధులతో కలిసి జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో అందజేశారు. సింగరేణి ఉద్యోగులు సంస్థ ఒప్పందం చేసుకున్న జాతీయ బ్యాంకుల్లో జీత ఖాతా కలిగి ఉంటే కోటి నుండి కోటి 25 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయం లభిస్తుందని తెలిపారు. కొన్ని బ్యాంకులు శాశ్వత అంగవైకల్యానికి కూడా భారీగా బీమా వర్తింపజేస్తున్నాయని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి జాతీయ బ్యాంకులతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ద్వారా కూడా ఈ ఉచిత ప్రమాద బీమా పథకం అమలులో ఉందన్నారు. ఇప్పటికే గని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదా ల్లో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఈ పథకం కింద కోటి రూపాయలకు పైగా నష్టపరిహారం అందినట్లు తెలిపారు. యూనియన్ బ్యాంకులో జీత ఖాతా కలిగి ఉన్న సాదం సత్యనారాయణకు ఈ బీమా వర్తించగా, బ్యాంకు రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, జోనల్ హెడ్ ఎం. రవీంద్రబాబు తదితర అధికారులతో కలిసి చెక్కును అందజేశారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి మాట్లాడుతూ, తమ బ్యాంకులో సాలరీ అకౌంట్ కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను ఉద్యోగులకు వివరించారు. ప్రమాద బీమాతో పాటు ఏటీఎం కార్డు ద్వారా అదనంగా మరో పది లక్షల రూపాయల వరకు బీమా లభించే అవకాశం ఉందన్నారు. జోనల్ హెడ్ రవీంద్రబాబు మాట్లాడుతూ, సింగరేణి అమలు చేస్తున్న ఈ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింపజేయనున్నట్లు తెలిపారు. అలాగే యూనియన్ బ్యాంక్ ఇన్సూరెన్స్ కవరేజిని కోటి నుంచి కోటి 25 లక్షల వరకు పెంచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన సాదం సత్యనారాయణకు కోటి రూపాయల బీమా చెక్కు అందజేయడం సంతోషకర మన్నారు. బీమా క్లెయిమ్ ఆలస్యమైనప్పటికీ యూనియన్ బ్యాంక్ అధికారులు ప్రత్యేక చొరవతో మంజూరు చేయించడం అభినందనీయం అన్నారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, జోనల్ హెడ్ ఎం. రవీంద్రబాబు, ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ కొమురయ్య, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డివై పీఎంలు రాజేష్, కిరణ్, సీనియర్ పీఓలు సురేందర్, ప్రశాంత్ తదితరులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# శ్రీరాంపూర్ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా

### - తలంబ్రాలు, వస్త్రాలు సమర్పించిన 7వ డివిజన్ కార్పొరేటర్



**మంచిర్యాల, 27,మార్చి (ప్రజా జ్యోతి):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ శ్రీరాంపూర్ కాలనీలో ఉన్న హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 7వ డివిజన్ కార్పొరేటర్ ఎల్పుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ అధ్యక్షుడు చిలుక మల్లేష్, సీనియర్ నాయకులు పొట్లచర్ల రాములు, చిలుముల రాయమల్లు, బండి తిరుపతి, కాదాశి రాజన్న, మొగిలి చంద్రన్న, శనిగరం భూమన్న, జాడి స్వామి, మోతే కాంతన్న, బక్కదట్ల ఓదెలు, సకినాల మల్లేష్, శనిగరం సదానందం తదితరులతో కలిసి స్వామివారికి తలంబ్రాలు, వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకురాలు తాండ్ర శారదతో పాటు యూత్ నాయకులు కాదాశి నితీష్, బొబ్బిలి రాకేష్, గుజ్జుల చందు, హేమంత్, గజ్జల పవన్, శనిగరం అరవింద్, ఉప్పకోయిల తరుణ్, జమాల్పూర్ అభినయ్, మాదరి సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవం సందర్భంగా గీతా పారాయణం భక్తులతో ఘనంగా నిర్వహించగా, అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. అలాగే కళ్యాణ మహోత్సవానికి క్వింటాల్ బియ్యం అందజేయడంతో పాటు ఆర్థిక సహాయం కూడా చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎల్పుల రవీందర్ మాట్లాడుతూ, ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముడు అందరి జీవితాల్లో సత్యం, నీతి, సహనం, దయ వంటి గుణాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భాగ్యం కల్పించిన భగవంతునికి, 7వ డివిజన్ ప్రజలకు పాదాభివందనాలు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామన్నారు.

# దండేపల్లి మండలంలో సీతారాముల కళ్యాణ వైభవం

## -కనుల పండువగా సాగిన వేడుకలు-సాయంత్రం కమనీయంగా పల్లకి సేవ





**దండేపల్లి,మార్చి27(ప్రజాజ్యోతి):** మండలవ్యాప్తంగా బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని రామాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. జైశ్రీరామ్ నామస్మరణతో ఆయా గ్రామాలు మారుమోగాయి..**శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువు:**ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణాన్ని వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా జరిపించారు. ముత్యాల తలంబ్రాల వేడుకను భక్తులు కనులారా వీక్షించి తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేయడంతో పాటు పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.**వైభవంగా పల్లకి సేవ:**సాయంత్రం వేళ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించిన పల్లకిలో ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగించారు. మంగళవాయిద్యాలు, భజన బృందాల కీర్తనలు, మహిళల కోలాటాల మధ్య పల్లకి సేవ నయనానందకరంగా సాగింది. ఇళ్లకు ఎదురుగా భక్తులు స్వామివారికి నీరాజనాలు అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణంతో భక్తిరస మయంగా మారిన షిర్కే కాలనీ


## - జీఎం మునిగంటి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా మహోత్సవం



**నస్పూర్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** చైత్ర శుద్ధ నవమి సందర్భంగా శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ షిర్కే కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జై శ్రీరామ్, గోవింద గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగి భక్తజనం భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.శుక్రవారం ఉదయం 11 గంటల 5 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ -- ఉమారాణి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.జీఎం దంపతులు తమ నివాసం నుంచి వాయిద్యాల నడుమ తలంబ్రాలతో కళ్యాణ ప్రాంగణానికి విచ్చేయగా, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నియమనిష్ఠలతో జరిగిన ఈ వేడుకలో జీఎం దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై రామనామస్మరణలో మైమరిచిపోయారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు మజ్జిగ అందజేయగా, అనంతరం పానకం, అన్నప్రసాద వితరణ చేపట్టారు. జీఎం దంపతులతో పాటు అధికారులు, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యానారాయణ, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్పీ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (ఆడిట్) దామోదర్ రావు, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, న్యూటెక్ గని మేనేజర్ కూరపాటి శ్రీనివాస్, సీనియర్ పీఓ సురేందర్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు, ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.



# గ్రామస్థుల సామాజిక ఐక్యతకు మరియు కాంగ్రెస్ చైతన్యానికి ప్రతీకగా వేడుకలు



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబర గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురునులే నారాయణ, యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, బంబర సర్పంచ్ కృష్ణాజీ, వైస్ ప్రెసిడెంట్ సెల్వట్కార్ పేంటు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, జనరల్ సెక్రటరీ శివాజీ వెంకట్రావు, గ్రామ పటేల్ జాడి ప్రభాకర్, కిషన్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.నేతలు భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆ శీ ర్వా దా ల ను స్వీకరించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం గ్రామంలోని సామాజిక ఐక్యతను మరియు పార్టీ చైతన్యాన్ని ప్రతిబింబించే విధంగా ఉందని తెలిపారు.

# భక్తి సందడిలో సీతారాముల కళ్యాణం

## -మాజీ జడ్పీటీసీ అజేయ్ కుమార్ కుటుంబంతో పట్టు వస్త్రాల సమర్పణ



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :**శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక బంబారా రామాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం జరుపుకున్నాం.ఈ ఆధ్యాత్మిక వేడుకలో మాజీ జడ్పీటీసి పారుపల్లి అజేయ్ కుమార్ తన కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తిశ్రద్ధతో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య కల్యాణక్రతువు కనుల పండువగా సాగింది. ఆలయ ప్రాంగణం "జై శ్రీరామ్" నామస్మరణతో మారుమోగింది.ఈ సందర్భంగా అజేయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం, గ్రామాభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు పొందారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయబడ్డాయి.మాజీ **జడ్పీటీసి మాట్లాడుతూ:**"సీతారాముల కల్యాణం లోకానికి ఆదర్శం. స్వామివారి సేవలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం" అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా కల్యాణాన్ని తిలకించారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**జైపూర్ మార్చి 27 ప్రజా జ్యోతి :**జైపూర్ మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాడి లక్ష్మి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు.శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం పూలతో, తోరణాలతో అందంగా అలంకరించగా, పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల దివ్య వివాహం సంప్రదాయబద్ధంగా జరిగి నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాడి లక్ష్మి మాట్లాడుతూ, గ్రామంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించగా, అందరూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీరామనవమి, ఎస్ ఎస్ ఎం పాఠశాల స్థాపన దినోత్సవం ఘనంగా

**మంచిర్యాల, 27,,మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని గరిమెళ్ల ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శ్రీరామనవమి సందర్భంగా, అలాగే పాఠశాల స్థాపన దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా సుధాకర్, అధ్యక్షుడు చందూరు మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి గుండా సుధాకర్ శ్రీరాముడి మహిమను వివరంగా వివరిస్తూ, ఆయన కుటుంబ విలువలను ఎంతో చక్కగా వివరించారు. దేశం, రాష్ట్ర పరిపాలనలో కూడా రామరాజ్యం వంటి ఆదర్శ పాలన అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీరాముడిని స్తుతిస్తూ భజనలు, భక్తి గీతాలు, శ్లోకాలు ఆలపించారు.ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.



# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

## -మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి

**మంచిర్యాల, 28, మార్చి (ప్రజా జ్యోతి):** ఈనెల 30, 31 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రు. కృష్ణయ్య నాయకత్వంలో నిర్వహించనున్న భారీ ధర్నాను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి బీసీ సమాజానికి విజ్ఞప్తి చేసింది. ఈ ధర్నాకు తమ సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతోందని తెలిపారు.దేశం, రాష్ట్ర స్థాయిలో బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ, గతంలో దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా బీసీల ముఖ్యమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా బీసీల ప్రధాన డిమాండ్లను వారు వివరించారు. పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీలకు రోస్టర్ విధానం అమలు చేసి ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. బీసీల సామాజిక రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో ప్రత్యేక బీసీ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, వేముల అశోక్, కీర్తి రవి, రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా అమేజింగ్ స్టార్ అశోక్ వేములకు సన్మానం

**మంచిర్యాల, 27 మార్చి (ప్రజా జ్యోతి):** ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమేజింగ్ స్టార్ అశోక్ వేముల ను శుక్రవారం మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అశోక్ వేముల గత కొన్ని సంవత్సరాలుగా చిన్న, పెద్ద సినిమాల్లో తన ప్రతిభను చాటుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. బీసీ వర్గానికి చెందిన ముద్దుబిడ్డగా "అమేజింగ్ స్టార్"గా గుర్తింపు పొందిన ఆయన నిర్మించి, నటించిన పలు చిత్రాలకు అవార్డులు కూడా లభించాయన్నారు.ఇప్పటివరకు 70కి పైగా సినిమాల్లో, 35 డివోషనల్ మరియు జానపద పాటల్లో నటిస్తూ, నిర్మాతగా కూడా పౌరాణిక, జానపద, సామాజిక పాత్రలు పోషించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఈ కళాకారుడిని సన్మానించడం తమకు గర్వకారణమని భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన అశోక్ వేముల



మాట్లాడుతూ, తన కళా ప్రయాణానికి గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని, సన్మానం చేసిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, కంకణాల సత్యనారాయణ, రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, కీర్తి రవి, చెలిమెల అంజయ్య, మల్లేశం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెన్షన్‌తో వృద్ధాప్యంలో ఎలా బ్రతకాలి- సింగరేణి వయోవృద్ధ పెన్షనర్ల ఆవేదన

## - మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం

**మంచిర్యాల, 27,మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణిలో దశాబ్దాల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన తర్వాత తక్కువ పెన్షన్‌తో జీవనం కొనసాగించడం తీవ్రంగా కష్టసాధ్యమైందని వృద్ధాప్య పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో తమకు లభిస్తున్న పెన్షన్ జీవనావసరాలకు సరిపోకపోవడంతో వృద్ధాప్యంలో ఎలా బ్రతకాలన్న ఆందోళన వ్యక్తం చేశారు. 250 నుంచి 2 వేల లోపు పెన్షన్ పొందుతున్న వృద్ధులైన సింగరేణి పెన్షనర్లు తాము తమ అరిగోషను వివరించారు.మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీనగర్‌లో నిర్వహించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న పెన్షనర్లు గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కలిపి కనీసం 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే 1989లో జరిగిన కోల్ మైన్స్ పెన్షన్ ఒప్పందాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే సవరించాలని కోరారు.వైద్య భద్రత విషయంలోనూ అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ, సీపీఎంఆర్ఎస్ హెల్త్ కార్డు ద్వారా కనీసం రూ.25 లక్షల వరకు వైద్య సదుపాయాలు కల్పించాలని సమావేశం అభ్యర్థించింది. అంతేకాకుండా, 2016 నుండి అమల్లోకి వచ్చిన గ్రాట్యుటీ సీలింగ్ ప్రకారం రూ.20 లక్షల మొత్తాన్ని అర్హులైన వారికి చెల్లించాలని, విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు, వైట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వంత ఇల్లు లేని పెన్షనర్లకు ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కేటాయించాలని కూడా సమావేశం కోరింది.ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అదే సమయంలో, ఈ డిమాండ్ల సాధన కోసం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న దేశవ్యాప్త ధర్నాకు సంఘీభావంగా, ఈ నెల 30న మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ పోరాటం చేస్తున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు సమావేశం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.ఈ సమావేశానికి అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పి. నర్సయ్యతో పాటు మందమర్రి, శ్రీరాంపూర్, నస్పూర్, గోలేటి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ ప్రాంతాల నాయకులు హాజరయ్యారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో 1వ వార్డు కౌన్సిలర్ వినోద్ సేవా స్ఫూర్తి





**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అసిఫాబాద్ పట్టణంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లని మజ్జిగ అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.అనంతరం జాడి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు సేవ చేయడం తమకు ఆనందంగా ఉందని అన్నారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మజ్జిగను స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి, శుభ్రతతో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, యువకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం

## -రామ నామస్మరణ తో మారుమ్రోగిన దేవాలయాలు



**జన్నారం,మార్చ్27(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణాన్నికన్నులపండుగగా నిర్వహించారు.సీతారాముల కల్యాణం సందర్భంగా ఉదయం నుండే ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేఖాలు నిర్వహించారు.కల్యాణం సందర్భంగా శ్రీ రామ నామస్మరణ తో దేవాలయాలు మారుమ్రోగాయి.మండల కేంద్రంలోని పట్టాభి సీతారామ చంద్ర స్వామి ఆలయంలో వేద పండితులు గుండి నరహరి శర్మ, గుండి సత్తయ్య శర్మ,గుండి గణేష్ శర్మ,ఆలయ పురోహితులు సంజయ్ త్రిపాఠి ల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కల్యాణ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్,గుండ సుధాకర్,రాజన్న,పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచిర్యాల, కోల్ బెల్ట్ ప్రాంతాల్లో శ్రీరామ నామస్మరణతో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం




**మంచిర్యాల, 27, మార్చి (ప్రజాజ్యోతి):**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంతో పాటు కోల్ బెల్ట్ ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు శ్రీరామ నామస్మరణతో మారుమోగి, భక్తుల రద్దీతో పండుగ వాతావరణం నెలకొంది. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల, హమాలివాడ, తోలవాగు, సూర్యనగర్, హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లోని శ్రీరామ, హనుమాన్ దేవాలయాల్లో పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణ ముహూర్తంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోల్ బెల్ట్ ప్రాంతమైన శ్రీరాంపూర్, నస్పూర్ ప్రాంతాల్లో కూడా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నస్పూర్ దేవాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునగంటి శ్రీనివాస్ దంపతులతో పాటు సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ నామస్మరణతో ప్రాంతమంతా భక్తి పరవశంలో మునిగిపోయింది. అలాగే శ్రీరాంపూర్ కాలనీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో విజయ్ శర్మ, నవీన్ శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మంచినీటి సదుపాయం, క్యూ లైన్లు, దర్శన ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించి ప్రతి భక్తుడికి కళ్యాణం స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రసాద దాతలు బజ్జీర్ లక్ష్మణ్--వాసవి, వీరభద్ర స్వామి--స్రవంతి సేవలందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మల్లెత్తుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, శనివారం మహాయజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు కూడా భక్తుల సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం మీద శ్రీరామనవమి సందర్భంగా మంచిర్యాల జిల్లాలో భక్తి, ఆనందం, ఆధ్యాత్మికత కలగలిపిన వాతావరణంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.



# అక్రమ కార్యకర్తపాలపై పోలీసుల కఠిన చర్యలు, ఇసుక రవాణా పై ప్రత్యేక నిఘా

## అక్రమంగా ఇసుక తరలి స్తున్న వ్యక్తుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురిపై ఎక్స్టార్షన్ కేసులు నమోదు

### కొమురం భీం జిల్లా ఎస్పీ నీతిక పంత్

**మార్చ్ 27 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై జిల్లా పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ నితికా పంత్, గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాల మేరకుజిల్లాలో అక్రమ ఇసుక రవాణా, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ నీతిక పంత్ స్పష్టం చేశారు. గత రెండు రోజులలో జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కేసులు, నమోదు చేశామని అన్నారు. కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, కేరమేరి లో 1 కేసు, కౌటాల 1 కేసు, బెజ్జూర్ లో 1 కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటనలపై రెండు ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. అందేవెల్లి గ్రామంలో ఒక్కరు , ట్రాక్టర్ డ్రైవర్లను భయపెట్టి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. అలాగే రాసపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్ డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలపై సంబంధిత వ్యక్తులపై ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. అక్రమంగా ఇతరుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం, అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుండే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అనుమానాస్పద సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని నీతిక పంత్ కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**జన్నారం,మార్చ్27(ప్రజాజ్యోతి):**
జన్నారం మండల కేంద్రానికి చెందిన శనిగారపు మహేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం ఇప్పటివరకు లక్షల్లో ఖర్చు చేశారు. ఈ విషయం తెలుసుకున్న జన్నారం మండల మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం రోజున చికిత్స నిమిత్తం రూపాయలు 18300 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా మహేంద్ర సంఘం నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన



శనివారపు మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని, దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం నాయకులు చిలువేరు నర్సయ్య,కోడిజుట్టు రాజన్న,పిల్లి మల్లయ్య,పర్ల కనకయ్య,మదిరె సతీష్,సంద కృష్ణ,నగురి మహేందర్,గోపాల్,జాజాల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# చిర్రకుంటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మందమర్రి టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :**
శ్రీరామనవమి పురస్కరించుకొని చిర్రకుంట గ్రామంలో భక్తాంజనేయ దేవాలయం సమీపంలో సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు గ్రామ పెద్దల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ రామ టెంకి శ్రీలత తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దాల రాజయ్య సిద్ధం జనార్ధన్ ఓదెల సంపత్ రావు దుర్గం సుధాకర్ ఒడ్నాల సాయి కామెర బాలయ్య అత్తి పోశయ్య గ్రామస్తులు గ్రామ యువకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మస్కాపూర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**ఖానాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్షికోత్సవ కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలను చక్రపాణి వాసుదేవాచార్యులు,చక్రపాణి నరసింహమూర్తి, నిమ్మగడ్డ సందీప్ శర్మ, నిమ్మగడ్డ శరత్ చంద్ర, ఆలయ అర్చకులు సరస్వతి ఆనంద్ శర్మ, సరస్వతి అభిషేక్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని భక్తులకు కళ్ళకు అద్దినట్టుగా వేద పండితులు వివరిస్తూ ముత్యాల తలంబ్రాలతో కళ్యాణం అశేష భక్తుల మధ్య జరిపించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇందులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ మస్కాపూర్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు సాయంత్రం గ్రామ పురవీధుల గుండా స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విడిసి సభ్యులు, యువకులు, సర్పంచ్ పాలకవర్గం గ్రామ పెద్దలు పాల్గొని శాంతియుతంగా కార్యక్రమాన్ని ముగించారు.



# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఉట్నూర్, మార్చి 27 ( ప్రజా జ్యోతి ):**
ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాజులగూడ ఆవాసం యందు ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైనా సీసీ రోడ్డు నిర్మాణనికి శుక్రవారం బాబాపూర్ సర్పంచ్ మేస్రం గంగాదేవి-ప్రభాకర్ పూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకళ, వార్డు సభ్యులు చంద్రకళబాయి, మాణికరావు భీంరావ్ రాజు, జంగు, ప్రభాకర్ పాల్గొన్నారు.



# నేరడిగొండలో తెగబడ్డ దొంగలు తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

**- ఆసుపత్రికి వెళ్లిన సమయంలో ఇల్లు గుల్ల**





**నేరడిగొండ, మార్చి 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లోకి చొరబడి భారీగా నగదు, బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ గ్రామానికి చెందిన జాదవ్ భీమారావు ( ఏపీవో / ఈసీ – ఈజీఎస్ ) తన కుమార్తె ప్రసవం కోసం ఈ నెల 26న ఉదయం ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి ఆదిలాబాద్ ఆసుపత్రికి వెళ్లారు.తెల్లవారుజామున వెలుగులోకి..శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు భీమారావు కుమారుడు హైదరాబాద్ నుండి ఇంటికి చేరుకోగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండటమే కాకుండా సామాన్లన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వెంటనే తండ్రికి సమాచారం అందించగా, ఉదయం 6 గంటలకు కుటుంబ సభ్యులు చేరుకుని పరిశీలించగా దొంగతనం జరిగినట్లు నిర్ధారణ అయింది.దొంగలు బీరువాలోని 1 తులం బంగారం కమ్మలు, 2 తులాల నల్లపూసల హారం, 9 గ్రాముల చైన్, 5 గ్రాముల మరో రెండు జతల కమ్మలతో పాటు, 11.5 తులాల వెండి పట్టీలు, రూ. 10,000 నగదు మరియు కొన్ని రోల్డ్ గోల్డ్ ఆభరణాలను ఎత్తుకెళ్లారు. మొత్తం రూపాయలు 725,000 లక్షల నష్టం జరిగినట్టు బాధితుడు భీమారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే రెక్కీ నిర్వహించి దొంగలు ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు.

# శ్రీరామనవమి ర్యాలీ కి పటిష్ట బందోబస్తు

**-డ్రోన్, సీసీటీవీ కెమెరాల తో పర్యవేక్షణ-బందోబస్తులో పాల్గొన్న 300 మంది సిబ్బంది**

**-పట్టణంలోని ప్రధాన కూడళ్ళ గుండా కొనసాగిన ర్యాలీ**

**-సిబ్బందికి సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27, (ప్రజా జ్యోతి):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి జిల్లా పోలీసులు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. స్థానిక టీఎన్జీవో గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, ముఖ్య మార్గాల వెంట ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీ సజావుగా, శాంతి యుతంగా కొనసాగేందుకు సుమారు 300 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలుగా డ్రోన్ కెమెరాలు, సీ సీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించబడిందని అన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. పోలీసు శాఖ తరఫున ప్రజల భద్రతకు అన్ని విధాల చర్యలు తీసుకున్నామని, ప్రజలు నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్రోన్ కెమెరా సిసి కెమెరా ద్వారా జిల్లా ఎస్పీ ర్యాలీ ప్రశాంతంగా కొనసాగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, శిక్షణ ఐపీ ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, సిఐ లు ఎస్ ఐ లు ఆర్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరిగే శ్రీరామ నవమి శోభాయాత్రకు భారీ పోలీసు బందోబస్తు

**జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల వెల్లడి**




**ఖానాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లాలో జరిగే శ్రీరామ నవమి శోభాయాత్రకు పోలీసు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. ఇటు నిర్మల్ తో పాటు, భైంసా ప్రాంతాల్లో కూడా శోభాయాత్ర ఉండడంతో పోలీసులందరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ శోభాయాత్రను శాంతియుత వాతావరణం జరుపుకోవాలని అన్నారు.పలు ప్రాంతాల్లో వీడియోగ్రఫీ తో పాటు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇక నిర్మల్ పట్టణంలో 400 మంది, భైంసా పట్టణంలో 220 పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ ల పర్యవేక్షణలో ఈ పోలీస్ బందోబస్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# బాసరలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**శ్రీరామ నామ స్మరణతో మారు మోగిన బాసర**





**బాసర.మార్చి 27.(ప్రజా జ్యోతి):**బాసరలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బాసర గ్రామంలోని రేణుకాపూర్ హనుమాన్ ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజామున నుంచే ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరాముడి విగ్రహంతో శోభాయాత్రను బాసర గ్రామంలో వైభవంగా నిర్వహించారు. పల్లకిలో అలంకరించిన శ్రీరాముడిని గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లగా, భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ భక్తి పరవశంతో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు.గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా మార్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ఎక్కడ చూసినా భక్తి వాతావరణం నెలకొని, శ్రీరామనామ స్మరణతో బాసర మార్మోగింది.ఈ వేడుకలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# ఖానాపూర్ లో ఘనంగా రాములోరి కళ్యాణం

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**రామనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం**

**ఖానాపూర్, మార్చి 27 ( ప్రజా జ్యోతి ) :** పవిత్ర ఉత్తరవాహిని గౌతమి నది తీరాన ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల అతి పురాతనమైన శ్రీ సీతారామ చంద్ర ఆంజనేయ ఆలయంలో రాములోరి కళ్యాణం అత్యంత కమ నీయంగా రమనీయంగా ఘనంగా శుక్రవారం జరిగింది శ్రీరామ నవమి పర్వదిన వేడుకలు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక చలువ పందిళ్ళు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేసి భక్తులకు వేడి కలగకుండా సౌకర్యాలు ఏర్పరిచారు శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు నిమ్మగడ్డ శివప్రసాద్ పంతులు, విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ, రాఘవ శర్మ వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం సహస్రనామార్చన, తులసీ పుష్పలతో అర్చన అనంతరం సంతోష్ రావ్ దేశ్ పాండే గృహం నుండి స్వామి వారి విగ్రహాలు, ఆభరణాలు, తలంబ్రాలు మంగళ వాయిద్యాలతో ఎదుర్కోలు, జపాది హోమాలు, మహాపూర్ణాహుతి స్వాగత పూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. తలంబ్రాల వేడుక నేత్ర పర్వంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య జరిగాయి. మహిళలకు, పురుషులకు వేరు వేరుగా అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు ఒడిబియ్యం సమర్పించుకకొని కట్న కానుకలు రాములోరికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాల వితరణతో స్వామివారి కళ్యాణం శాంతియుతంగా జరిగింది.



# ఘనంగా మాజీ మంత్రి, స్వర్గీ య సి.ఆర్.ఆర్ జయంతి

## సి.ఆర్.ఆర్. అమర్ రహే నినా దాలతో మార్మోగిన జిల్లా కాం గ్రెస్ పార్టీ కార్యాలయం



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పా ర్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, స్వర్గీయ చిలు కూరి రామచంద్రారెడ్డి జయం తిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అ భిమానులు పెద్ద సంఖ్యలో పా ల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సి. ఆర్.ఆర్ ఆదిలాబాద్ పంచా యతీ సమితి అధ్యక్షుడిగా త న రాజకీయ ప్రస్థానాన్ని ప్రారం భించి, నాలుగు సార్లు ఆదిలా బాద్ ఎమ్మెల్యేగా గెలిచి, ఒక సారి మంత్రిగా పనిచేసి జిల్లా చరిత్రలో చెరగని ముద్ర వేశార ని అన్నారు. ఆదిలాబాద్ జి ల్లా అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయ న కృషి ఫలితంగా ఆదిలాబా ద్ లో రిమ్స్ ఆసుపత్రి ఏర్పడి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పే ర్కొన్నారు. అలాగే మత్తడి వా గు ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వే ల ఎకరాలకు సాగునీరు అం దించి, రైతుల జీవితాల్లో మా ర్పు తీసుకువచ్చారని గుర్తు చే శారు. నిరుపేదలకు గృహ స్థ లాలు అందించి వేలాది కు టుంబాలకు ఆశ్రయం కల్పించి న ప్రజా నాయకుడిగా ఆయన అభివర్ణించారు. లోయర్ పెన్ గంగ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఆదిలాబాద్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలని ఆ యన కలగన్నారని తెలిపారు. ఆదిలాబాద్ ప్రజలకు చేసిన సే వలను గుర్తించి పెన్‌గంగ న దిపై నిర్మించిన చనాక-- కోరా టా బ్యారేజీకి తెలంగాణ ప్ర భుత్వం ఆయన పేరును నా మకరణం చేయడం గర్వకార ణమని అన్నారు.సి.ఆర్.ఆర్. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి లో కీలక పాత్ర పోషించి, ప్రజ ల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ ఆర్ సోదరుడు చిలు కూరి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండా రి అనుష, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోరం చు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సం తోష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శాంతన్ రా వు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉ పాధ్యక్షులు గిమ్మ దీపక్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, మాజీ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీ ష్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్య క్షులు బూరుగుల మల్లేష్, జి ల్లా కాంగ్రెస్ కోశాధికారి అభిషే క్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అక్తర్ అలీ, జిల్లా కాం గ్రెస్ జనరల్ సెక్రటరీ గౌలి సం జయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ చిందం రఘువంషి, ఇమ్రాన్. బోత్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారా యణ, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమా ర్, పలువురు కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.



# నిర్మల్ పట్టణంలోని శ్యాంగడ్ హత్య కేసును చేదించిన పోలీసులు

## -ఇద్దరు నిందితులు అరెస్ట్- నేరం చేసిన వాళ్ళు శిక్ష నుంచి తప్పించుకోలేరు ని

## నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,వెల్లడి



**ఖానాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి ):** జిల్లా కేంద్ర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసును నిర్మల్ పట్టణ పోలీసులు 48 గంటల్లోనే చేదించారు.24న నిర్మల్ పట్టణంలోని శ్యామ్ గడ్ సమీపంలో కోట వెనుక భాగంలో జరిగిన హత్య కేసును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, పర్యవేక్షణలో నిర్మల్ టౌన్ పోలీసులు చాక చక్యంగా సి.సి పుటేజీ ఆధారంగా ఛేదించారు. కెమెరాకు శుక్రవారం వివరాలను ఎ ఎస్పీ సాయికిరణ్ తెలియజేశారు పట్టణానికి చెందిన తిరుమల అనే మహిళను ఒకరికి తెలియకుండా ఒకరు అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఇందులో గుప్పలపాడు శ్రీనివాస్ వెంకటేష్ రాజు తో పాటు హత్యకు గురైన మృతులు గజానందు సైతం కొద్దిరోజులుగా వ్యవహారం నడుపుకుంటున్నారు ఈ విషయం బయటపడడంతో మృతుడు గజానంద్ తిరుమల తనకే సొంతమని భావించి మిగతా నిందితులతో, తరచూ మిగతా వారితో గొడవలు పడేవాడని దీని కారణంగా మిగతా శ్రీనివాస్ రాజులు 24న నిందితులు అందరూ కలిసి మృతునికి బాగా మద్యం తాగించి అనంతరం, మృతుడిని బలవంతంగా శ్యామ్ గడ్ సమీపంలోని కోట వెనుక ప్రాంతానికి తీసుకెళ్లి, కట్టెలతో కొట్టి, బీరు సీసాలతో గాయపరిచి హత్య చేసి, శవాన్ని నీటి గుంతలో పడవేసి అక్కడి నుండి పరారయ్యారు. మరో రోజు ఈ నెల 25న మృతుడి మేనత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేయబడింది. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాలను విశ్లేషించి నిందితులను గుర్తించి పోలీసులు తిరుమల, గుపాల్వాడ్ శ్రీనివాస్‌లను అరెస్ట్ చేశారు.మిగిలిన నిందితులు వెంకటేష్ రాజు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు.నేరం చేసిన వ్యక్తులు ఎవరుశిక్ష నుంచి తప్పించుకోలేరు.నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఎలాంటి నేరాలు ఘోరాలు చేసిన వ్యక్తులు చట్టం నుండి తప్పించుకోలేరని నిర్మల్ ఎస్పి సాయి కిరణ్ తెలిపారు ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించడం పోలీసుల సమన్వయంతో జరిగిన కృషి ఫలితమని పేర్కొన్నారు.ప్రజలు చిన్నచిన్న వివాదాలను హింసాత్మక మార్గాల్లో పరిష్కరించుకోవడం వల్ల ఇలాంటి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటాయని, ఎలాంటి సమస్యలు ఉన్నా చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కారం కోరాలని సూచించారు ఆలోచన రహితంగా ఆవేశంతో తీసుకున్న మీ చర్య వల్ల వచ్చేవరకు చేరిందని అన్నారు పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని అన్నారు .ఈ కేసు ఛేదనలో నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య, ఎస్.ఐ సుమాంజలి, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ గురుదేవ సేవాశ్రమంలో వైభవంగా సీతారాముల కల్యాణం



**నేరడిగొండ మార్చి 27 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో గల శ్రీ గురుదేవ సేవాశ్రమంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే ఆశ్రమ ప్రాంగణం భక్తుల రామనామ స్మరణతో మారుమోగింది.గ్రామ వీధుల్లో భజన కీర్తనలుఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు, ఆశ్రమ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు భజన కీర్తనలు ఆలపిస్తూ, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. అనంతరం స్థానిక హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆశ్రమ వేద పండితులు బ్రహ్మశ్రీ అమరేశ్వరయ్య పర్యవేక్షణలో సీతారాముల కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. మాంగళ్య ధారణ ఘట్టాన్ని భక్తులు కనులారా వీక్షించి తరించారు. ఈ వేడుకను చూడటానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు.కల్యాణం అనంతరం ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తుల సహకారంతో ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, ఆశ్రమ భక్తులు జె. భోజన్న, వి. భూమన్న, పి బాపు, పి. దమ్మయ్య, మందుల రమేష్, ఆర్ శ్రీనివాస్, వి.ఎన్. రాజేశ్వర్, ఎం లింగన్న, జే భూమన్న, ఎస్ మల్లేష్, భూతి నారాయణ, ఆర్ దేవేందర్, వి నరేందర్, బూస రమణయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ మూసివేత

## ఆందోళన లో ఇంధన వినియోగదారులు

**కడెం, మర్చి 27 (ప్రజా జ్యోతి):** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీ జీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని జిల్లా అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అ లా కనిపించడం లేదు. కొరత స్పష్టంగా కనిపిస్తుంది. కడెం మండలం లింగాపూర్ గ్రామం లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నడు స్తున్న పెట్రోల్ బంక్ లో గత కొ ద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ లేదని బోర్డులు పెట్టి మూసివే షారు. దీంతో రైతులు ఇంధ నం వినియోగ దారులు, ఆ యా గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడాల్సి న పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారు లు స్పందించి పెట్రోల్ బంకు లో డీజిల్, పెట్రోల్ అందుబా టులో ఉండేలా చూడాలని ఆయా గ్రామాల రైతులు, విని యోగ దారులు, ప్రజలు కోరు తున్నారు.



# జై శ్రీరామ్...నామస్మరణతో మారు మ్రోగిన రామాలయాలు

-ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఘనంగా శ్రీ రాములోరి కళ్యా ణ మహోత్సవం

-భక్తులతో కిట కిట లాడినరా మాలయాలు-అదిలాబాదులో ప్రత్యేక పూ జలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

-ప్రత్యేక అన్నదాన ప్రసాద కా ర్యక్రమాలు





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం శ్రీ రాములోరి కళ్యా ణ మహోత్సవం ఘనంగా, వై భవంగా నిర్వహించారు. శ్రీ రామనవమిని పురస్కరించు కొని భక్తులు పెద్ద ఎత్తున రా మాలయాలకు పరుగులు తీ సి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు తీర్చుకున్నారు. మధ్యా హ్నం హిందూ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం శ్రీరామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. వేద పండితు ల మంత్రోచ్చారణలతో శ్రీ సీతా రాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పెద్ద ఎత్తున ప్రజలు, భక్తు లు తరలి వెళ్లారు. ఆలయాల న్నీ భక్తులతో కిట కిటలాడా యి. మండుటెండను సైతం లె క్కచేయకుండా భక్తులు పెద్ద ఎత్తున రామాలయాలకు పరుగులు తీశారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ నిర్వా హకులు భక్తులు ఎలాంటి ఇ బ్బందులు ఎదుర్కోకుండా ప్ర త్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అన్నదాన ప్రసాద కార్యక్రమాలు కూడా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ మహో త్సవాన్ని నిర్వహించారు. ప్ర త్యేక తలంబ్రాలు ఏర్పాటు చే సి సీతారాముల కళ్యాణం సం దర్భంగా భక్తులకు పంచారు. పెద్ద ఎత్తున కట్న కానుకలు కూడా సమర్పించారు. వివిధ పార్టీల నాయకులు అధికారు లు పెద్ద ఎత్తున రాములోరి కళ్యాణ మహోత్సవానికి హాజ రై ప్రత్యేక పూజలు నిర్వహిం చి తలంబ్రాలు సమర్పించా రు. దీనికి ముందుగా శ్రీ సీతా రాముల విగ్రహాలతో గ్రామా ల లో శోభయాత్ర నిర్వహించా రు. సీతా రాముల విగ్రహాల పల్లకి నీ ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. **ఆదిలాబాద్ లో కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక పూజలు** :శ్రీరామనవమి సందర్భంగా శు క్రవారం పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోనీ శ్రీ సీతారామాంజనేయ దేవాల యంలో, తీర్పెల్లి రామాలయం లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక పూజలు ని ర్వ హించారు. కలెక్టర్ తో పా టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, ఎమ్మెల్యే పాయల శంకర్, తహసిల్దార్ శ్రీదేవి, నాయ బ్ తహసీల్దార్ శ్రీవాణి, వార్డుల కౌన్సిలర్లు సుష్మ, ఓం ప్రకాష్ జైస్వాల్, ఆర్ఐ యాజ్వేందర్, భక్తులు, అధికారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొ న్నారు. **రామాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు-జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవ మి శు భాకాంక్షలు:** స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ రామాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, శుక్రవారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించి న ప్రత్యేక పూజా కార్యక్రమాల లో పాల్గొన్నారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చార ణల మధ్య భక్తిశ్రద్ధలతో శ్రీరా మచంద్ర పట్టాభిషేకము, క ళ్యాణ మహోత్సవము అంగ రంగ వైభవంగా భక్తి శ్రద్ధల న డుమ నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్ర జలందరికీ శ్రీ రామనవమి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్ర జలు శాంతి భద్రతలను కాపా డుకుంటూ పండుగను ఆనం దంగా జరుపుకోవాలని కోరా రు. పండుగ సందర్భంగా ఎ లాంటి అవాంఛనీయ ఘటన లు చోటు చేసుకోకుండా పోలీ స్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్య దేవాల యాల వద్ద, ర్యాలీ ల వద్ద ప్ర త్యేక బందోబస్తు ఏర్పాటు చే సి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీ సుకున్నామని చెప్పారు.ప్రజ లు పోలీస్ శాఖకు సహ కరిం చారని అన్నారు. **శ్రీరామ నవమి వేడుకల్లో పా ల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి:** శ్రీ రామనవమి పర్వదినం సం దర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆ యన స్వగ్రామం మావల లో ని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజా రులు స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అంద జేసి ఆశీర్వదించారు. అనం తరం నిర్వహించిన శ్రీ సీతారా మ కళ్యాణంలో పాలు పంచు కుని తరించారు. అటు ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని శం కర్ గుట్టలో నూతనంగా ని ర్మించిన హనుమాన్ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. విగ్రహం ప్రతిష్టాప న సందర్భంగా శ్రీ సీతారామ క ల్యా ణం నిర్వహించగా ఈ క ల్యాణ మహోత్సవం లో పా ల్గొన్నారు.





# సాధు సమ్మేళనంలో సేవా దృక్పథం

## దాతలను సన్మానించిన సర్పంచ్

**నేరడిగొండ మార్చి 27 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తేజాపూర్ గ్రామంలో నిర్వహించిన సాధు సమ్మేళనం ఆధ్యాత్మిక శోభతో పాటు సేవా నిరతికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేసిన దాతలను గ్రామ సర్పంచ్ సింగారపు వసుంధర నవీన్ ప్రత్యేకంగా అభినందించారు. సేవలో తరించిన యువతసాధు సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తాగునీటి ఎద్దడి కలగకుండా దాసరి మిట్టు, సింగారపు కృష్ణ, దాసరి రాకేష్, నిశాంత్, మల్లేపల్లి ప్రశాంత్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మినరల్ వాటర్ సరఫరా చేశారు. వారి నిరంతర సేవలను గుర్తించిన సర్పంచ్, శుక్రవారం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# ఘనంగా 'విజయ వైడూర్యం' పుస్తకావిష్కరణ

## పుస్తకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ శ్రీకాంత్

**నేరడిగొండ మార్చి 27( ప్రజాజ్యోతి ):**

చారిత్రక నేపథ్యం ఉన్న వడూర్ (వైడూర్యపురం) గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రచయిత, కవి, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు శ్రీ బొందిడి పురుషోత్తమరావు రచించిన "విజయ వైడూర్యం" పుస్తకాన్ని గ్రామ నూతన సర్పంచ్ శ్రీ శ్రీకాంత్, ఉపసర్పంచ్ శ్రీమతి ఎరెడ్ల మమత చంద్రశేఖర్ ఇతర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వడూర్ గ్రామం వందల ఏళ్ల క్రితమే వైడూర్యపురంగా ప్రసిద్ధి చెందిందని, నిర్మల్ రాజ్యంలో ఆర్థిక సంపదకు, వనరులకు నిలయంగా ఉండేదని గుర్తుచేశారు. ముప్పై ఐదు కులాలు, వివిధ వృత్తుల సంగమమైన ఈ గ్రామంలో ఎందరో మహానుభావులు జన్మించి, వివిధ రంగాల్లో నైపుణ్యం ప్రదర్శిస్తూ ఊరికి పేరు తెచ్చారని కొనియాడారు. గతంలో రచయిత రాసిన "వైడూర్యపుర వైభవం" పుస్తకం లాగే, నేటి "విజయ వైడూర్యం" కూడా నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రచయిత పురుషోత్తమరావు మాట్లాడుతూ.. తన స్వస్థలంపై ఉన్న మమకారంతోనే ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఈ బృహత్కార్యానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. గతంలో 47 మంది, ప్రస్తుతం 33 మంది గ్రామ ప్రముఖుల విజయగాథలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. తన బాల్య స్నేహితుడు, ప్రజా సేవకు అంకితమైన డా॥ ముదోల్కర్ మల్లేశ్వర్ కు ఈ కృతిని అంకితం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నరు. కృతి స్వీకర్త డా॥ మల్లేశ్వర్ మాట్లాడుతూ.. మిత్రుడు పురుషోత్తమరావు తనపై ఉన్న ప్రేమతో ఈ పుస్తకాన్ని అంకితమివ్వడం తన అదృష్టమని, ఇందుకు గ్రామస్థులకు, రచయితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యువనేతలు, సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు చొక్కపెల్లి రాములు రచయితను, కృతి స్వీకర్తను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బాసర పెట్రోల్ బంకులో నో స్టాక్ బోర్డు

## ఆందోళన లో ఇంధన వినియోగదారులు

### మూడు రోజుల నుండి నో స్టాక్ బోర్డు

**బాసర, మర్చి 27 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలోని హెచ్ పి బంక్ లో మూడు రోజుల నుండి నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు బాసర మండల వాహనదారులు రైతులకు పెట్రోల్ డీజిల్ లేక ఇబ్బందులు పడుతున్నారు పెట్రోల్, డీజిల్, ఎల్పీ జీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని జిల్లా అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అ లా కనిపించడం లేదు. కొరత స్పష్టంగా కనిపిస్తుంది. పెట్రోల్ బంక్ లో మూడు రోజుల నుండి పెట్రోల్, డీజిల్ లేదని నో స్టాక్ బోర్డులు పెట్టి మూసివే షారు. దీంతో రైతులు ఇంధ నం వినియోగ దారులు, ఆ యా గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడాల్సి న పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారు లు స్పందించి పెట్రోల్ బంకు లో డీజిల్, పెట్రోల్ అందుబా టులో ఉండేలా చూడాలని బాసర మండల గ్రామాల రైతులు, విని యోగ దారులు, ప్రజలు కోరు తున్నారు.




# ఇద్దరు దొంగలు అరెస్టు, రిమాండ్

## 48 గంటలలో చేయించిన కేసు- 100% రికవరీ

### ఆదిలాబాద్ టూ టౌన్ పోలీ స్ స్టేషన్లో కేసు నమోదు

### టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లోని చిలుకూరి లక్ష్మి నగర్ కు చెందిన ఎ1) షేక్ సమీర్ (24) ం/శీ షేక్ హుస్సేన్, ఎ2) షేక్ అబ్దుల్ ఫయాజ్ (33) ం/శీ రషీద్, లను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు చెప్పారు. గత 25 న ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మ హాలక్ష్మి వాడలో బాధితురాలు దొబ్బల మీనాక్షి ఇంటిలో జరి గిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ట్లు,2 టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు తెలిపారు. నిందితుల ను శుక్రవారం పట్టణంలో ప ట్టుకొని రిమాండ్ కు తరలిం చినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి దొంగతనం చేసిన రెం డు వెండి పట్టీలను, పలు రోల్డ్ గోల్డ్ ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. దొంగతనం చేసిన మొ త్తాన్ని రికవరీ చేసినట్లు తెలి పారు. రెండు రోజుల్లో దొంగత నం కేసును చే దించి ఇద్దరు దొంగలను పట్టుకోవడం తో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై అఖిల్, సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.




# బోరింగ్ చేతి పంపు

# మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్ గన్నిగా

**కెరమెరి మార్చి 27:ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలోని గొండుగూడ గ్రామపంచాయతీ ఉన్న తాగునీటి బోరింగ్ చేతి పంపు కొన్ని నెల్లలు పని చేయడంలేదు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ విషయాన్ని ఉమ్రి గ్రామస్తులు సర్పంచ్ అన్నిగా గారు ఉప సర్పంచ్ సాగర్ గారికి దృష్టికి తీసుకెళ్లాగా వారు వెంటనే స్పందించారు సర్పంచ్ అన్నిగా ఆదేశాల మేరకు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే చెడిపోయిన బోరింగ్ చేతి పంపు తక్షణమే మరమ్మత్తులు చేపట్టించి వేసవి కాలం ప్రజలకు తాగునీటికష్టాలను ఇబ్బంది లేకుండ పరిష్కరించారు దీంతో గ్రామస్తులు ,అదే ముకుందరావు, సంతోష్, దిలీప్ హర్షంవక్తంచేస్తూ సర్పంచ్ గారికి అభినందనలు తెలియజేశారు.



# ఈదులవాడలో ఆధ్యాత్మిక వాతావరణం- బోడగుట్టపై శ్రీరామనవమి వేడుకలు


**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :** ఈదులవాడ గ్రామపంచాయితీ పరిధిలోని బోడగుట్టపై శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం గ్రామస్థుల సహకారంతో భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానం నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారిశెట్టి ప్రేమ్‌సాగర్ ముఖ్య పాత్ర పోషించారు. అలాగే మారిశెట్టి రమేష్, జోగుల సాయి వంశీ, కొండ రవీందర్, ఎన్. చిరంజీవి, ఏ. లింగమూర్తి, మారిశెట్టి తిరుపతి, బోడ మహేష్, అగిడి రమేష్, యూ. రాజయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరాముని జయజయధ్వానాలతో భక్తి వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మరింత వైభవంగా ఈ వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు.



# శ్రీరామ నవమి సందర్భంగా వైభవంగా సీతారాముల కల్యాణం

## పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు

**మంచిర్యాల, 27, మార్చి ( ప్రజా జ్యోతి):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలోని మూడో వార్డు మహంకాళివాడలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు “జై శ్రీరామ్” నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపాలిటీ చైర్పర్సన్ పెద్దింటి పద్మ--శ్రీనివాస్ దంపతులు, వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్, మూడో వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్, ఇతర కౌన్సిలర్లు,కాంగ్రెస్‌పార్టీసీనియర్‌నాయకులుపాల్గొన్నారు. భక్తులంతా స్వామివారి కృపకు పాత్రులవుతూ, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# దివంగత మాజీ మంత్రి రామ చంద్రా రెడ్డికి ఘణంగా నివా ళులర్పించిన బోరంచు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27, (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి స్వర్గీయ చిలు కూరి రామచంద్రా రెడ్డి జయం తిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వారి స్వగృహం లో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో తెలంగాణ కి సాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఆర్‌ఆర్ సోదరులు లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అ ల్లూరి సంజీవ్ రెడ్డి, మాజీ టి పిసిసి ప్రధాన కార్యదర్శి గండ్ర త్ సుజాత లతో కలిసి సిఆర్ ఆర్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపిం చుకుంటూ మహానేత సేవల ను నెమరు వేసుకున్నారు. అటు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చే సిన సీఆర్‌ఆర్ జయంతి వేడు కల్లో పాల్గొని సీఆర్‌ఆర్ చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణులు, నా యకులతో కలిసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాళులు అ ర్పించారు. చిత్ర పటం వద్ద శ్ర ద్ధాంజలి ఘటించి వారి సేవల ను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ తన జీవితం మొ త్తం ప్రజా సేవకే అంకితం చేసి, తన చివరి క్షణం వరకు ఆది లాబాద్ ప్రజల బాగోగుల కోస మే పనిచేసిన వ్యక్తి సీఆర్‌ఆర్ అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రి గా పనిచేసిన తన రా జకీయ ప్రస్థానంలో ఎంతోమం ది నాయకులని క్రమశిక్షణ కలి గిన పార్టీ నాయకులను త యారుచేసిన ఆయనకు సదా రుణపడి ఉంటామని అన్నా రు. తన హయాంలో ఎన్నో సాగునీటి ప్రాజక్టులు, అభివృ ద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆ మహానేత మనమధ్య లేకు న్నా ప్రజల గుండెల్లో చిర స్థా యిగా మిగిలిపోతారని అ న్నారు. ఆయన చూపిన మా ర్గంలో నడుస్తూ ప్రతీ ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృ షి చేయాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకు లు అంబకంటి అశోక్, డిసిసి కోశాధికారి అల్లూరి అభిషేక్ రెడ్డి, మావల సర్పంచ్, డిసిసి ప్రధాన కార్యదర్శి ధర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అ ట్ల గోవర్ధన్ రెడ్డి, భూమా రెడ్డి, మల్లా రెడ్డి, బోజా రెడ్డి , దేవి దాస్ చారి, సుధాకర్ గౌడ్, గు డిపెల్లి నగేష్, యువజన కాం గ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, శాంతన్ రావు , దీ పక్ రావు, రూపేష్ రెడ్డి, కో ఆ ప్షన్ మెంబర్ రహీం ఖాన్, ఆ లిమ్, ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నేరడిగొండ, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
నేరడిగొండ మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొనడం తన అదృష్టమని భావిస్తున్నట్లు తెలిపారు. ఇంతటి పవిత్రమైన కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ నాయకులు, శబరిమాత ఆశ్రమ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు భక్తులు పాల్గొని తరించారు. కళ్యాణం





అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మృతి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 27,(ప్రజాజ్యోతి)**
నూతనంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన అక్కపెల్లి లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. శుక్రవారం ఉదయం ఇచ్చోడ మండలం లోని దేవుల్ నాయక్ తండా గ్రామ సరిహద్దు లోని కుప్టీ ఘాట్ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్ర మాదంలో తీవ్ర గాయాల పా లయ్యారు. తన కారులో ఉద యం నిర్మల్ వైపు వెళుతుండ గా డివైడర్ కు ఢీ కొన్న ప్రమా దంలో లక్ష్మణ్ కు తీవ్ర గా యా లు కావడంతో స్థానికులు వెం టనే అంబులెన్స్ ద్వారా ఆది లాబాద్ రిమ్స్ కు తర లించా రు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చో డ మండలంలోని తలమద్రి గ్రామానికి చెందిన అక్కేపెల్లి ల క్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృ తి చెందిన వార్తా పలువురిని దిగ్భ్రాంతి కి గురి చేసింది. శుక్రవారం ఉదయం కుప్టి ఘా ట్ సమీపంలోని జాతీయ ర హదారిపై జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్ర గాయాలు కావ డంతో మొదట



ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. పరిస్థి తి మరింత విషమించడంతో హైదరాబాద్ కు తరలించి ఓ ఆసుపత్రి లో చేర్చారు. చికి త్స పొందుతూ లక్ష్మణ్ తుది శ్వాస విడిచారు. మాజీ ఎం పీ, రాజ్ గోండ్ సేవ సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయం బాపు రావు కి లక్ష్మణ్ అత్యంత స న్నిహితుడిగా ఉంటూ పార్టీ కో సం అహర్నిశలు కృషి చెయ్య డంలో లక్ష్మణ్ ముందు వరస లో ఉండేవారు. పార్టీ అధిష్టా నం ఆయనకు ఇటీవలే నూత న కార్యవర్గం కూర్పులో జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్థానం క ల్పించారు. లక్ష్మణ్ మృతి పట్ల మాజీ ఎంపీ సోయం బా పూ రావు తీవ్ర దిగ్భ్రాంతికి లోన య్యారు. సోయం బాపూ రా వు మృతుని కుటుంబ సభ్యు లకు ఆ దేవుడు ధైర్యం ప్రసా దించాలని, కుటుంబ సభ్యు లకు ఆయన సానుభూతిని వ్యక్తం చేశారు. లక్ష్మణ్ అంత్య క్రియలు నేడు (శనివారం)వారి స్వగ్రామమైన తలమద్రి లో ని ర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# చెర్ల నాగప్ప మృతి.. షుగర్‌తో పోరాడి ఓడిన జీవితం

### కుటుంబానికి డీసీసీ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణక్క పరామర్శ



**కెరమెరి మార్చి 27,ప్రజా జ్యోతి**
కెరమెరి మండల కేంద్రంలోని నెహ్రూ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు చెర్ల దుర్గయ్య తండ్రి చెర్ల నాగప్ప శుక్రవారం మృతిచెందారు. కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం ఇటీవల తీవ్రంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో నాగప్ప కన్నుమూశారు. నాగప్ప మృతి కుటుంబ సభ్యులను, బంధువులను తీవ్ర విషాదంలో ముంచింది. కుటుంబానికి ఆధారంగా నిలిచిన పెద్దమనిషి లేకపోవడంతో ఇంటి వద్ద దుఃఖ వాతావరణం నెలకొంది. ప్రాంతీయంగా అందరితో స్నేహంగా మెలిగే స్వభావం కలిగిన నాగప్ప మరణ వార్త తెలిసి పలువురు స్థానికులు, పరిచయస్తులు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క నాగప్ప మృతిపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆమె నెహ్రూ నగర్‌లోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. దుర్గయ్యతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, నాగప్ప ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.నాగప్ప మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు సుజాయిత్ ఖాన్, ఉత్తమ్,కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రత్యేక కథనం- నేడు "ఎర్త్ అవర్"

**- ఒక గంట చీకటి... ప్రకాశవంతమైన భవిష్యత్తుకు సంకల్పం**

**మంచిర్యాల, 27, మార్చి (ప్రజా జ్యోతి):**భూమి మనకు జీవనాధారం.




మనం శ్వాసించే గాలి, తాగే నీరు, తినే ఆహారం---ఇవన్నీ భూమి నుంచే లభిస్తాయి. అయితే ఆధునిక జీవనశైలిలో మనుషుల చర్యల వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించే కార్యక్రమమే "ఎర్త్ అవర్".ప్రతి సంవత్సరం మార్చి నెలలో చివరి శనివారం రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకు ఒక గంట పాటు లైట్లు ఆపివేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది స్వచ్ఛందంగా పాల్గొనే ఈ ఉద్యమం పర్యావరణ రక్షణకు ప్రతీకగా నిలిచింది.ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా "ఎర్త్ అవర్""ఎర్త్ అవర్" కార్యక్రమాన్ని వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ప్రారంభించింది. 2007లో ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో మొదలైన ఈ కార్యక్రమం, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది పాల్గొనే మహా ఉద్యమంగా మారింది.ఈ సమయంలో ప్రపంచంలోని ప్రముఖ కట్టడాలు కూడా తమ లైట్లు ఆపివేస్తాయి. ఈఫిల్ టవర్, బుర్జ్ ఖలీఫా వంటి ప్రసిద్ధ నిర్మాణాలు కూడా ఈ కార్యక్రమంలో భాగమవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బలమైన సందేశం ఇస్తున్నాయి.కేవలం లైట్లు ఆర్పడం కాదు... బాధ్యతకు సంకేతంఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యుత్ ఆదా చేయడం మాత్రమే కాదు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నాశనం వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన కలిగించడం ప్రధాన లక్ష్యం.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకుని చిన్నచిన్న మార్పులు చేస్తే పెద్ద ఫలితాలు సాధ్యమవుతాయని ఈ కార్యక్రమం సూచిస్తోంది.చిన్న మార్పులు... పెద్ద ప్రభావంఎర్త్ అవర్ సందర్భంగా మాత్రమే కాకుండా ప్రతిరోజూ కూడా పర్యావరణాన్ని కాపాడే అలవాట్లు అలవరుచుకోవాలి. అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడం, చెట్లు నాటడం వంటి చర్యలు తీసుకోవాలి.ప్రతి రోజు ఒక చిన్న అడుగు వేస్తే భూమిని రక్షించవచ్చని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.భవిష్యత్తు తరాలకు సంకల్పంఎర్త్ అవర్ మనకు కేవలం ఒక గంట చీకటి కాదు---భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచాన్ని అందించేందుకు ఒక సంకల్పం. ఈ కార్యక్రమం మనలో బాధ్యతను పెంపొందిస్తూ, ప్రకృతి విలువను గుర్తు చేస్తుంది.ఈ సందర్భంగా డెమోక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.మొత్తానికి."ఎర్త్ అవర్" మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది---ఒక గంట చీకటి మనకు ప్రకాశవంతమైన భవిష్యత్తు దిశగా నడిపిస్తుంది. మనమందరం కలిసి పనిచేస్తే భూమిని కాపాడటం అసాధ్యం కాదు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము

**కెరమెరి మార్చి 27,ప్రజాజ్యోతి**



కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జన్కపూర్‌లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారి తనయుడు, యువ నాయకులు కోవ సాయినాథ్-హారిక దంపతులు పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె,హరిత గారు,ఆసిఫాబాద్ మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి మునీర్ అహ్మద్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.